మళ్లీ కారుదే సర్కారు

- పొరపాటున కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే బతుకులు ఆగం
- ఢిల్లీలో ఓ మాట.. గల్లీలో మరో మాట
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- హుస్నాబాద్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

నంధారంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

అక్కన్నపేట, నవంబర్ 1: ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్ఎస్‌దేనని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అఖండ విజయాన్ని అందించాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నందారం, కపూర్‌నాయక్‌తండా, తురుకవానికుంట, పోతారం(జే), ధర్మారం, మసిరెడ్డితండా, మల్‌చెర్వుతండా, రేగొండ, గోవర్ధనగిరి, బొడిగపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలప్పుడు వచ్చే పార్టీలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పొరపాటున కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే మన బతుకులు ఆగమవుతాయన్నారు. మన చావు మనమే కొనితెచ్చుకున్నట్లు ఉంటుందన్నారు. ఢిల్లీలో ఓ మాట, గల్లీలో ఓ మాట మాట్లాడుతూ మోసాలు చేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు కావాలన్నారు. మూడోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చేస్తానన్నారు. డప్పుచప్పుళ్లు, మంగళహారతులు, బోనా లు, కోలాటాలుతో మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, నేషనల్ లేబర్ కోఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, మండల ఇన్‌చార్జులు మ్యాక నారాయణ, కాసర్ల అశోక్‌బాబు, లింగాల సాయన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలోత్ బీలూనాయక్, రామచంద్రం, పెండెల రమాదేవి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కందుల రాంరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవర్ధనగిరిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

బెజ్జంకి క్రాసింగ్ వద్ద ఎమ్మెల్యే రసమయి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

బెజ్జంకి, నవంబర్ 1 : జెజ్జంకి క్రాసింగ్ వద్ద బుధవారం సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వాహనాన్ని ఎస్సై నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల నియామవళిని పాటిస్తూ అధికారులకు సహకరిస్తామని తెలిపారు.

18న విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

హుస్నాబాద్‌లో విశ్వరూప సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 1 : ఏబీసీడీ వర్గీకరణ కోసం ఈ నెల 18న తలపెట్టిన విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి యాదగిరి కోరారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం విశ్వరూప మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం కోసం చేస్తున్న ఈ పోరాటంలో ప్రతిఒక్కరూ కలిసిరావాలన్నారు. మహాసభకు మాదిగ ఉపకులాలకు చెందిన వారు లక్షలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి సామ్రాట్ ప్రకాశ్, సీనియర్ నాయకులు ఎనగందుల లక్ష్మీనారాయణ, మాట్ల వెంకటస్వామి, అశోక్, సమ్మయ్య, కొమురయ్య ఫ్రాన్సిస్, తిరుపతి, వెంకటేశ్, సంపత్ పాల్గొన్నారు.

సతీశ్ కుమార్‌ను గెలిపించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 1 : హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత కోరారు. పట్టణంలోని ఆరో వార్డులో బుధవారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. మరోమారు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, వాల సుప్రజ, గూళ్ల రాజు, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యుడు అయూబ్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మణ్ నాయక్, సారయ్య, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్, భూపతిరెడ్డి, రవీందర్, స్వరూప, రజిత, నవీన్, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టణంలోని ఆరో వార్డులో ప్రచారం చేస్తున్న వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత

గూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

బెజ్జంకి, నవంబర్ 1: మానకొండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా మండల కేంద్రంతో పాటు, గూడెం, దాచారం, రేగులపల్లి, తోటపల్లితోపాటు పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికి వెళ్లి బుధవారం ప్రచా రం నిర్వహించారు. రేగుపల్లిలో హనుమాన్ దేవాలయం, తోటపల్లిలో శివాలయంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

హమాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సుతారి కనకయ్య

కోహెడ, నవంబర్ 1 : మండలంలోని గుండారెడ్డిపల్లిలో బుధవారం హమాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా మద్దెల మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా దండవేని మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా దానవేని రాజయ్య, కోశాధికారిగా నక్క సంజీవ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని మాజీ సర్పంచ్ సుతారి కనకయ్య శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కోనవేని కిషన్, హమాలీలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

బెజ్జంకి, నవంబర్ 1: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట డీఆర్డీవో జయదవ్, ఏపీడీ రవీందర్, డీపీఎం కరుణాకర్, వాసుదేవ్, ఏపీఎం నర్సయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

ఎమ్మెల్యే రసమయి సమక్షంలో చేరికలు

బెజ్జంకి, నవంబర్ 1: మండలంలోని గుండారం, పెరుకబండ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.